# కాంగ్రెస్ అధిష్ఠానానికి 650 కోట్లు?

- సమకూర్చిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖుడు!
- సంచలనంగా మారిన ఈడీ సోదాలు.
- కర్ణాటక తరహాలోనే ఇక్కడి నుంచి నిధులు



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): త్వరలో ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు తెలంగాణ నుంచి భారీగా నిధులు వెళ్తున్నాయా..? హవాలా మార్గంలో కొన్ని రాష్ట్రాలకు హైదరాబాద్ నుంచి నిధులు తరలించారా? అంటే ఔననే అంటున్నాయి ఈడీ వర్గాలు. త్వరలో నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిధులు తరలిస్తున్నారన్న ఆరోపణలు మరోసారి వినిపిస్తున్నాయి. ఇటీవలే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నుంచి నిధులు తరలించినట్టు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇదే తరహాలో ఢిల్లీలోని అధిష్ఠానానికి రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ప్రముఖుడు ఒకరు రూ.650 కోట్ల నిధులను సమకూర్చినట్టు ప్రచారం జరుగుతున్నది. ఏ రూపంలో నిధులు మళ్లాయన్నదానిపై ఈడీ అధికారులు కూపీ లాగుతున్నారు. మహారాష్ట్ర మీదుగా ఢిల్లీకి నిధులు వెళ్లినట్టు ప్రచారం జరుగుతున్నది. రాష్ట్రంలోని ఓ కీలక నేత కేంద్రంగానే ఇది సాగినట్టు అనుమానాలు బలపడుతున్నాయి. నెలన్నర నుంచి నిధుల తరలింపు జరుగుతున్నది. దీంట్లో కొందరు బడా హవాలా వ్యాపారులు కీలకంగా వ్యవహరించినట్టు తెలుస్తున్నది. కొన్ని నిధులు హర్యానాకు కూడా చేర్చినట్టు చెప్తున్నారు. దీనిని ఢిల్లీలోని అధిష్ఠానం పెద్ద ఒకరు నేరుగా పర్యవేక్షించినట్టు చెప్తున్నారు. రాష్ట్రంలోని అనేక మంది అనుమానితులపై ఈడీ అధికారులు నిఘా పెట్టారు. వారి లావాదేవీలను తనిఖీ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ ఇంత పెద్ద మొత్తం ఒకేసారి హవాలా రూపంలో చేతులు మారలేదని రాష్ట్రంలోని ఓ అధికారి వ్యాఖ్యానించారు. నెలన్నర క్రితమే ఈ తంతంగం పూర్తయిందని చెప్తున్నారు. అయితే, ఒక కేసు విచారణపై మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తిని విచారించగా ఢిల్లీ, తెలంగాణ లింకు బయటకు వచ్చిందని చెప్తున్నారు.

**ఆ డబ్బు ఎక్కడిది?**

రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ప్రముఖుడు అధిష్ఠానానికి ఎక్కడి నుంచి నిధులు సమకూర్చారన్నది ఆసక్తికరంగా మారింది. ఇటీవల రాష్ట్రంలో పలు పనులను, కాంట్రాక్టులను ఫైనల్ చేసిన విషయం తెల్సిందే. వీటిపై బహిరంగంగానే అవినీతి ఆరోపణలున్నాయి. వీటితోపాటు ప్రపంచ బ్యాంకు పేరుతో కొన్ని పనులు చేపట్టనున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ పనులకు సంబంధించి పలువురు 'విరాళాలు' ఇచ్చినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఇక హైడ్రా పేరుతో జరుగుతున్న కూల్చివేతల వెనుక కూడా వసూళ్లు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున ఆరోపణలున్నాయి. వీటి నుంచే సమకూర్చి ఉంటారని చెప్తున్నారు. అధికార పార్టీలోని ఒక వర్గం పార్టీకి సంబంధించిన నిధుల వేట కొనసాగిస్తున్నది. దీనిపై పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలున్నాయి. అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకోవడానికి ఒక వర్గమే నిధుల సమీకరణ చేస్తున్నదని, దీంతో పనుల్లో, పదవుల్లో వాళ్లకే ప్రాధాన్యం లభిస్తున్నదని కూడా చెప్తున్నారు. తాజాగా జరిగిన ఈడీ దాడులకు కూడా కాంగ్రెస్ పార్టీలోని వర్గపోరే కారణమని చెప్తున్నారు. విషయం తెల్సిన పెద్ద మనుషుల పాత్ర కూడా దీని వెనుక లేకపోలేదని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.



శ్రీ చైతన్య కళాశాలకు 2 లక్షల జరిమానా విధించి, రసీదును అందజేస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

## శ్రీ చైతన్య కాలేజీలో ఫుడ్ పాయిజన్?

- 60 మంది విద్యార్థులకు అస్వస్థత
- కళాశాల ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన
- వైరల్ ఫీవరే అంటున్న ఏజీఎం
- అధికారుల తనిఖీ.. రూ.2 లక్షల ఫైన్

మాదాపూర్, సెప్టెంబర్ 27: హైదరాబాద్ మాదాపూర్‌లోని శ్రీ చైతన్య అక్షర భవన్ క్యాంపస్‌లో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ సమాచారం తెలిసిన విద్యార్థి సంఘాల నేతలు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ, నవ తెలంగాణ విద్యార్థి శక్తి సంఘం ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, వారిని కళాశాలలోనే నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత రెండురోజులుగా ఫుడ్ పాయిజన్‌తోపాటు వైరల్ ఫీవర్‌తో సుమారు 60 మందికి పైగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ నిఖిల్ చారి తెలిపారు. ఆందోళన సందర్భంగా కళాశాల గేటు అద్దాలు పగిలాయి. దీంతో పోలీసులు ఏబీవీపీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాలేదని, ఎవరో తప్పుగా సమాచారం ఇచ్చారని, కొందరికి వైరల్ ఫీవర్ వచ్చిందని కళాశాల ఏజీఎం శివ ప్రసాద్ తెలిపారు. మాదాపూర్‌లోని శ్రీ చైతన్య రెసిడెన్షియల్ కళాశాలను శుక్రవారం చందానగర్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి, ఏఎంహెచ్‌వో రవి, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. హాస్టల్‌లో అపరిశుభ్రత ఉండటంతో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ చైతన్య కళాశాలకు రూ.2 లక్షల జరిమానా విధించారు.



నూతనంగా ఏర్పడిన దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ కమిటీ కార్యవర్గం

## దామగుండం పరిరక్షణ జేఏసీ చైర్మన్‌గా వెంకటయ్య

పూడూరు, సెప్టెంబర్ 27: నేవీ రాడార్ సిగ్నల్ కేంద్రం ఏర్పాటును అడ్డుకొనేందుకు, దామగుండం అడవి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పరిరక్షణ జేఏసీ చైర్మన్ దేవనోనిగూడెం వెంకటయ్య పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం అడవి పరిరక్షణ జేఏసీ చైర్మన్‌గా వెంకటయ్యను ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా విజయ్ ఆర్య క్షత్రియ, మాజీ ఎంపీపీ మల్లేశం, సునంద బుగ్గన్న, విజయలక్ష్మి పండిట్, కోఆర్డినేటర్లుగా 19 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నేవీ రాడార్ సిగ్నల్ కేంద్రం ఏర్పాటును విరమించుకోవాలని, లేని పక్షంలో అన్నిపార్టీలు, సంఘాలను ఏకంచేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## స్కూళ్ల సమీపంలో జంక్‌ఫుడ్‌పై నిషేధం

- ఆల్కహాల్, డ్రగ్స్, పొగాకు అమ్మకాలపైనా..
- మత్తు పదార్థాల నియంత్రణకు ప్రహరీక్లబ్బులు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : పాఠశాలల సమీపంలో జంక్‌ఫుడ్, మత్తుపదార్థాల విక్రయాలపై ప్రభుత్వం నిషేధం విధించింది. 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జంక్‌ఫుడ్స్ విక్రయాలు జరుపొద్దని, డ్రగ్స్, ఆల్కహాల్, పొగాకు అమ్మకాలపై నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టంచేసింది. విద్యాలయాల్లో డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రహరీక్లబ్‌లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఈ ఏడాది జూలై 13న జీవో విడుదల చేసింది. తల్లిదండ్రులు, పోలీసులు, 6 నుంచి 10వ తరగతి విద్యార్థులతో కలిసి ఈ క్లబ్‌ను ఏర్పాటుచేస్తారు. పాఠశాల హెచ్ఎం క్లబ్‌కు అధ్యక్షుడిగా, సీనియర్ టీచర్ ఉపాధ్యక్షుడిగా, 6 నుంచి 10వ తరగతి వరకు క్లాసుకు ఇద్దరు చొప్పున, పీటీఏ(పేరెంట్ టీచర్ అసోసియేషన్)నుంచి ఒక ప్రతినిధి, స్థానిక పోలీసుస్టేషన్ నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో పోలీసుశాఖ, ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సహకారం తీసుకుంటారు. క్లబ్బుల పనితీరు, నిర్వహణపై విద్యాశాఖ సమగ్రమైన మార్గదర్శకాలు విడుదల చేసింది. క్లబ్‌లను ఏర్పాటుచేస్తూ జీవో ఇచ్చిన రెండు నెలల తర్వాత మార్గదర్శకాలివ్వడం గమనార్హం.

### ఇవీ మార్గదర్శకాలు..

- ప్రతి పాఠశాలలో నో డ్రగ్స్ సైన్‌బోర్డులు ఏర్పాటుచేయాలి. డ్రగ్స్‌తో నష్టాలను తెలియజేయడమే కాకుండా, వాటిపై అవగాహన కల్పించేలా గోడలపై నినాదాలు రాయించాలి.
- పాఠశాల ప్రాంగణంలో టోల్‌ఫ్రీ నంబర్లు(1800-599-6969, 1800-11-0031)ప్రదర్శించాలి. సూచనల బాక్స్ ఏర్పాటుచేయాలి.
- ప్రతి నెలా ప్రహరీక్లబ్ సమావేశాలు నిర్వహించాలి. యాక్షన్‌ప్లాన్ రూపొందించాలి. అందరితో డ్రగ్స్ నియంత్రణ ప్రతిజ్ఞ చేయించాలి.
- యాంటీడ్రగ్ డే(జూన్ 26), యాంటీటుబాకో డే(మే 21)లను నిర్వహించాలి.
- విద్యార్థులు సహపాఠ్య కార్యక్రమాలపై దృష్టిపెట్టేలా చూడాలి. నైపుణ్యాలు, ఆటలు, యోగా, మెడిటేషన్, మైండ్‌ఫుల్‌నెస్‌పై ఆకర్షితులయ్యేలా చేయాలి.


**రెడ్డి జన సంఘం**
**# 4-1-366, ABIDS, HYDERABAD.**
**స్కాలర్‌షిప్పులకై దరఖాస్తులు**
రెడ్డి జన సంఘం నుండి **2024-2025** సం|| కొరకు స్కాలర్‌షిప్పులు పొందుటకు కాలేజీలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల **(Merit cum Means)** నుండి దరఖాస్తులు **01-10-2024 నుండి 31-10-2024** వరకు కోరబడుచున్నవి. దరఖాస్తుఫారం: **www.reddyjanasangham.com** Website నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
**ఫోన్ : 040-24752986, వాట్సాప్ : 7981956543.**






**SBI**
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబై
ఫోన్: 022-22820427
అప్లై చేయడానికి QRని స్కాన్ చేయండి

**రెగ్యులర్ / కాంట్రాక్టు ప్రాతిపదికన స్పెషలిస్టు అధికారుల నియామకం**

భారతీయ స్టేట్ బ్యాంకు రెగ్యులర్ మరియు కాంట్రాక్టు ప్రాతిపదికన క్రింద పేర్కొనిన స్పెషలిస్టు ఉద్యోగాల కొరకు భారత పౌరుల నుండి దరఖాస్తులు కోరుచున్నది:

| క్రమ సంఖ్య | పోస్టు పేరు | గ్రేడ్ | ఖాళీ | టైప్ |
|---|---|---|---|---|
| ప్రకటన నం. CRPD/SCO/2024-25/15 | | | | |
| 1. | డిప్యూటీ మేనేజర్ (సిస్టమ్స్)- ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ అండ్ డెలివరీ | ఎంఎంజీఎస్-II | 187 | రెగ్యులర్ |
| 2. | డిప్యూటీ మేనేజర్ (సిస్టమ్స్)- ఇన్ఫ్రా సపోర్ట్ అండ్ క్లౌడ్ ఆపరేషన్స్ | ఎంఎంజీఎస్-II | 412 | |
| 3. | డిప్యూటీ మేనేజర్ (సిస్టమ్స్)- నెట్వర్కింగ్ ఆపరేషన్స్ | ఎంఎంజీఎస్-II | 80 | |
| 4. | డిప్యూటీ మేనేజర్ (సిస్టమ్స్)- ఐటి ఆర్కిటెక్ట్ | ఎంఎంజీఎస్-II | 27 | |
| 5. | డిప్యూటీ మేనేజర్ (సిస్టమ్స్)- ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ | ఎంఎంజీఎస్-II | 7 | |
| 6. | అసిస్టెంట్ మేనేజర్ (సిస్టమ్) | జెఎంజీఎస్-I | 798 | |
| ప్రకటన నం. CRPD/SCO/2024-25/16 | | | | |
| 1. | డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ -ఐటి రిస్క్ | ఎస్ఎంజీఎస్-V | 1 | కాంట్రాక్టు |
| 2. | అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్- ఐటి రిస్క్ | ఎస్ఎంజీఎస్-IV | 1 | |

అర్హతా ప్రమాణాలు (వయసు, విద్యా అర్హత, అనుభవం, ఉద్యోగ ప్రొఫైల్ మొదలైనవి), ఖాళీ వివరాలు, అవసరమైన ఫీజులు మరియు ఇతర వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తు మరియు ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు లింక్‌తో పాటు, బ్యాంక్ వెబ్‌సైట్ **https://bank.sbi/web/careers/current-openings** లో లభిస్తుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసే ముందు మరియు ఫీజు చెల్లించే ముందు పూర్తి ప్రకటనని చూసి, తమ అర్హతలను నిర్ధారించుకోమని సలహా.

- **ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లింపు తేదీ : 14.09.2024 నుండి 04.10.2024 వరకు.**

ఏవైనా సందేహాలు ఉన్నా, దయచేసి మాకు – **"CONTACT US" —> "Post Your Query"** లింకు ద్వారా వ్రాసి పంపండి. ఈ లింకు మీకు బ్యాంకు వెబ్ సైట్ **(https://bank.sbi/web/careers/post-your-query)** లో లభించును.

**స్థలం:** ముంబై
**తేదీ:** 14.09.2024
మహానిర్వహణాధికారి (ఆర్‌పి & పీఎం)


